www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 166 | మంగళవారం | 26.11.2024

# అదానీ డబ్బులు మాకొద్దు

## ఆయన ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరించాం

ఈ మేరకు ఆ సంస్థకు లేఖ కూడా రాశాం

అదానీ గ్రూప్ లంచాల ఆరోపణల నేపథ్యంలో కీలక నిర్ణయం

గొప్ప ఉద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ వర్సిటీని వివాదాల్లోకి లాగొద్దు

రాష్ట్ర ప్రభుత్వాన్ని వివాదాల్లోకి లాగితే నిరుద్యోగులు నష్టపోతారు

బీఆర్ఎస్ హయాంలో అదానీ సంస్థకు ఎన్నో ప్రాజెక్టులు ఇచ్చారు

అదానీతో బీఆర్ఎస్ నేతలు కమీషన్లు తిన్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:**

'దేశ వ్యాప్తంగా అదానీ వివాదం ముదురుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరించినట్లు ప్రకటించారు. ఈ మేరకు అదానీ సంస్థకు లేఖ రాశామన్నారు. అదానీ గ్రూప్ లంచాల ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీకి

మిగతా 2లో..


02

## లగచర్లకు పోతే రేవంత్‌ను ఉరికించి కొట్టేటోళ్లు

మానుకోట రాళ్ల మహత్యం ఏందో వాళ్లందరికీ తెలుసు

అల్లుడు, అదానీల కోసం సీఎం పనిచేస్తున్నడు

ఓట్లేసి గెలిపించిన జనాలను గోస పెడుతున్నడు

అవసరమైతే 119 నియోజకవర్గాల్లో ధర్నాలు చేస్తాం

బీఆర్ఎస్ అంటే బంజారా రాష్ట్ర సమితి అని నిరూపిస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా





## ఇంజనీర్లపై కాళేశ్వరం కమిషన్ చీఫ్ అసహనం

- ఏఈఈ-డీఈఈలతో కాళేశ్వరం కమిషన్ విచారణ
- ఫీల్డ్‌లో జరిగిన పనులకు సంబంధించిన రిజిస్టర్లు, సంతకాలు తీసుకున్న కమిషన్

**ప్రజానావ, ఖైరతాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. అయితే.. దీనిపై సమగ్ర విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ నేతృత్వంలో కాళేశ్వర కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే.. ఈ క్రమంలోనే సోమవారం మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీల వద్ద పనిచేసిన ఏఈఈడీఈఈలను కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ విచారించించారు. విచారణలో ఏఈఈడీఈఈ

మిగతా 2లో..

## విరాళం తిరస్కరించారు సరే.. అదానీతో ఒప్పందాల సంగతేంటి?

- దావోస్‌లో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాలు..
- డిస్కంలను అదానీ సంస్థల పరం చేస్తున్న కుట్రల మాటేమిటి?
- ఆయనతో కాంగ్రెస్ సర్కార్ చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:**

యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ స్పందించారు. అదానీ విరాళం తిరస్కరించారు సరే.. మరి ఒప్పందాలు

మిగతా 2లో..




02

## డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక ఇచ్చాం

- 11 నెలల పాటు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి
- బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాంతీయ పార్టీలతోనే న్యాయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

## త్వరలో రేషన్ కార్డులు అందజేస్తాం

కాళేశ్వరం నీటి చుక్క వాడకుండానే పెద్ద ఎత్తున వరి పంట పండించాం

అసెంబ్లీలో రైతు భరోసాపై చర్చించి తప్పకుండా ఇస్తాం

డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఉంటే ఇప్పటికైనా క్లియర్ చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్


02


02

## కూతురుతో కలిసి చెరువులో దూకిన తండ్రి

- బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఏడాదిన్నర కూతురు
- కూతురు అనారోగ్యంతో మనస్తాపం చెంది చెరువులో దూకిన వైనం
- నిజామాబాద్ జిల్లాలో ఘటన

## చికిత్స పొందుతూ విద్యార్థిని శైలజ మృతి

- ఫుడ్ పాయిజన్ కారణంగా నవంబర్ 5నుంచి వెంటిలేటర్‌పైనే చికిత్స
- పరిస్థితి విషమించి నిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూసిన విద్యార్థిని
- కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్


02

## అరెస్టైన అమాయకులను విడిపించాలి

- అరెస్టైన అమాయకులను విడిపించాలి
- సీఎం రేవంత్‌ను కలిసి కోరుతా
- కలెక్టర్‌పై దాడి ఘటనలో అమాయకులను జైల్లో వేశారు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య
- లగచర్లలో ఘటనలో అరెస్టైన 24 మందితో భేటీ


02

## కేసీఆర్ చేసిన తప్పులే.. సీఎం రేవంత్ చేస్తుండు

- గతంలో మల్లన్నసాగర్ భూసేకరణలో మోసం చేస్తే..
- ఇప్పుడు రేవంత్ లగచర్ల రైతులను మోసం చేస్తున్నరు
- భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం వచ్చేలా పోరాడుతాం
- రాజ్ పాకాలకు ఎందుకు డ్రగ్స్ టెస్టు చేయట్లేదో చెప్పాలి
- కేటీఆర్ మానుకోట వెళ్లి డ్రామాలు చేస్తున్నాడు
- బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు


02

# విరాళం తిరస్కరించారు సరే.. అదానీతో ఒప్పందాల సంగతేంటి?

(మొదటి పేజీ తరువాయి)

సంగతేంటని ప్రశ్నిస్తూ 'ఎక్స్' వేదిగా ప్రశ్నలు కురిపించారు. 'దావోస్‌లో అదానీతో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి? డిస్కంలను అదానీ సంస్థల పరం చేస్తున్న కుట్రల మాటేమిటి? 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడతామని అదానీ వస్తే మేం మర్యాదగా తిరస్కరించాం. కానీ, కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోంది. అదానీ అవినీతి బయటకు రాగానే ఇప్పుడు మాట మార్చారు. అదానీతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం'' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, ఇదే వ్యవహారంపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ''సీఎం ఢిల్లీ పర్యటనపై ప్రశ్నించడం రాష్ట్ర పౌరులుగా మా బాధ్యత. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన నిధులే రాష్ట్రానికి వచ్చాయి. అదనంగా కేంద్రం నుంచి ఒక్క రూపాయి తీసుకోలేదు. పోరాటం తెలంగాణ రక్తంలోనే ఉంది. మా జెండా మా అజెండా ఎప్పటికీ తెలంగాణ అభివృద్ధే'' అని అన్నారు.

# అరెస్టైన అమాయకులను విడిపించాలి

**ప్రజానావ, సంగారెడ్డి:**

లగచర్ల ఘటనలో అరెస్ట్ చేసిన అమాయకులను విడిపించాలని తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరుతానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. సోమవారం ఆయన లగచర్లలో కలెక్టర్, అధికారుల మీద దాడి ఘటనలో అరెస్టైన 24 మందితో భేటీ అయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న వారిని కలిసి మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డిని కలిసి లగచర్ల కేసుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తామన్నారు. ఈ కేసులో అమాయకులను విడుదల చేయాలని కోరారు. ఇప్పటికీ ఆ గ్రామస్థులు భయంతో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ మీద దాడి ఘటనలో అమాయకులను జైల్లో వేశారన్నారు. ఈ ఘటనలో పోలీసులు చాలా కర్కశంగా వ్యవహరించారని మండిపడ్డారు. కలెక్టర్ మీద దాడిని కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకు వెళతామన్నారు.

# కూతురుతో కలిసి చెరువులో దూకిన తండ్రి

**ప్రజానావ, నిజామాబాద్:**

నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్థాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్కల్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరువులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# అదానీ డబ్బులుమాకొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అదానీ సంస్థ కేటాయించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించడానికి నిరాకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశామన్నారు. '18.10.2024 నాటి మీ లేఖ ద్వారా అదానీ ఫౌండేషన్ తరపున యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ. 100 కోట్లు కేటాయించినందుకు మేము మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. విశ్వవిద్యాలయం సెక్షన్ 80జీ కింద ఐటీ మినహాయింపును పొందనందున నిధుల బదిలీ కోసం మేము ఇప్పటివరకు దాతలలో ఎవరినీ అడగలేదు. ఈ మినహాయింపు ఉత్తర్వులు ఇటీవల వచ్చినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు, తలెత్తుతున్న వివాదాలను దృష్టిలో ఉంచుకుని నిధుల బదిలీ చేయవద్దని కోరాలని ముఖ్యమంత్రి నన్ను ఆదేశించారు' అని జయేష్ రంజన్ అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారు.



**దేశంలో ఎవరికైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది...**

ఈ విషయంపై హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న స్కిల్స్ ఇండియా యూనివర్సిటీకి అదానీ గ్రూపు ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించామన్నారు. అదానీ సంస్థపై విమర్శల దృష్ట్యా విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. అదానీ సంస్థ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారన్నారు. అయితే రాజ్యాంగబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తామన్నారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రభుత్వ ప్రాజెక్టులు ఇస్తున్నామన్నారు. దేశంలో ఎవరికైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా, ఇలా ఏ సంస్థకైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గొప్ప ఉద్దేశంతో ప్రారంభించిన స్కిల్స్ వర్సిటీని వివాదాల్లోకి లాగడం తనకు, తన సహచర మంత్రులకు ఇష్టం లేదన్నారు. స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు వివాదం చేస్తున్నారని, వీటికి చెక్ పెట్టేందుకు సీఎస్ఆర్ కింద అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరామన్నారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగితే నిరుద్యోగులు నష్టపోతారన్నారు.

**కేసీఆర్ ఫ్యామిలో సీఎం పంచాయితీ...**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థకు ఎన్నో ప్రాజెక్టులు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. అదానీతో బీఆర్ఎస్ నేతలు కమీషన్లు తిన్నారన్నారు. కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవుతారని భావిస్తున్నారని, అలా అయితే కేసీఆర్ కుటుంబంలో కవిత జైలుకు వెళ్లారని ముందుగా కవిత సీఎం అవుతారన్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన ఢిల్లీ పర్యటనలపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీ పర్యటనకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని విమర్శిస్తున్నారని, తాను పైరవీలు, బెయిల్ కోసమో ఢిల్లీ వెళ్లలేదన్నారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసం ఢిల్లీ వెళ్తున్నామన్నారు. రేపు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర సమస్యలపై మాట్లాడతామన్నారు.

# చికిత్స పొందుతూ విద్యార్థిని శైలజ మృతి

**ప్రజానావ, ఖైరతాబాద్:**

గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కుమురంభీం జిల్లా వాంకిడి ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థిని శైలజ (16) మృతి చెందింది. అక్టోబర్ 30న పాఠశాలలో భోజనం చేసిన తర్వాత దాదాపు 60 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. విరేచనాలు, వాంతులు అవ్వడంతో వారందరినీ సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమించడంతో నవంబర్ 5న మెరుగైన వైద్యం కోసం పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు బాలికలు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశారు. తొమ్మిదో తరగతి బాలిక సి.శైలజ (16) కు అప్పటినుంచి వెంటిలేటర్‌పైనే చికిత్స అందిస్తూ వచ్చారు. చికిత్సకు శరీరం సహకరించడం లేదని, పరిస్థితి విషమించడంతో సోమవారం మధ్యాహ్నం బాలిక మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



**పోస్టుమార్టం పూర్తి.. గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత!**

బాలిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న గాంధీ ఆస్పత్రి వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న తన బిడ్డ మరణించడంతో తల్లి మీరాబాయి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. శైలజ మృతదేహానికి పోస్టు మార్టం పూర్తి కావడంతో పోలీస్ ఎస్కార్ట్ మధ్య ఆమె మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తరలిస్తున్నారు.

**ఆ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలి : మాజీ మంత్రి హరీశ్‌రావు**

విద్యార్థిని శైలజ (16) మృతిపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. 'ప్రభుత్వ నిర్లక్ష్యం గిరిజన బిడ్డకు శాపంగా మారింది. విషాహారంతో విద్యార్థిని ప్రాణం పోవడం కలచివేసింది. శైలజ ప్రాణాలు బలిగొన్న పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదే. విద్యార్థిని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆమె మరణాన్ని దాచేందుకు ప్రభుత్వం యత్నించింది. బాలిక కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ చేసిన తప్పులే.. సీఎం రేవంత్ చేస్తుండు

**ప్రజానావ, హైదరాబాద్:**

గతంలో కేసీఆర్ చేసిన తప్పులనే.. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. గతంలో మల్లన్నసాగర్ భూసేకరణ అయినా.. ఇప్పుడు లగచర్ల అయినా రైతులను ఒకేలా మోసం చేస్తున్నారన్నారు. లగచర్ల భూసేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 2013 భూసేకరణ చట్టం ఎందుకు అమలు చేయడంలేదన్నారు. బాధితుల పక్షాన రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోపాటు భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం వచ్చేలా పోరాటం చేస్తామన్నారు.

**రాజ్ పాకాలకు టెస్టు ఎందుకు చేయలేదో చెప్పాలి...**

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి స్నేహం లేకపోతే ఏ జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంలో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు ఎందుకు డ్రగ్స్ టెస్టు చేయడం లేదో సీఎం చెప్పాలని రఘునందన్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి, కేటీఆర్‌కు మధ్య అవినాభావ సంబంధం వల్లే డ్రగ్ టెస్టు చేయలేదన్నారు. ఇప్పటి వరకు డ్రగ్ టెస్టు చేయకపోవడం వెనుక తెలంగాణ పోలీసులు అంతర్యం ఏంటి ఈ రాష్ట్ర ప్రభుత్వ అంతర్యం ఏంటి అని నిలదీశారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయే ఫార్మా కారిడార్ అని ఓ సారి పారిశ్రామిక కారిడార్ అని మరోసారి చెబుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఒక నెల పాటు ఆయన ఢిల్లీకి తిరగడానికే సరిపోయిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో యూపీ నుంచి మహారాష్ట్ర వరకు హోర్డింగ్‌లు ఫుల్ పేజీ ప్రకటనలను బీఆర్ఎస్ ఎలా ఇచ్చుకుందో ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే తరహాలో వెళ్తుందని ఆరోపించారు.



**మానుకోటలో కేటీఆర్ డ్రామాలు...**

అధికారంలో ఉన్న పదేళ్లు అడ్డగోలుగా భూసేకరణ చేసిన కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు మానుకోటలో వెళ్లి డ్రామాలు చేస్తున్నాడని విమర్శించారు. మల్లన్నసాగర్ భూసేకరణ విషయంలో కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళను గొంతుపిసికి నిర్బంధించారని గుర్తుచేశారు. వంద ఎలుకలు తిన్న ఎలుక కాశీకి పోయిందన్న చందంగా కేటీఆర్ పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల కోసం దళితులు, బడుగు బలహీన వర్గాల భూములు లాకుంటుంటే ఈ కేటీఆర్ కంప్యూటర్ డబ్బాలు పట్టుకుని దావోస్ చుట్టూ తిరిగాడే తప్ప ఏ ఒక్క గ్రామానికి రాలేదన్నారు. ఇప్పుడొచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నాడని విమర్శించాడు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు అధికారంలో ఒక నీతి ప్రతిపక్షంలో మరొక నీతి అవలంభిస్తున్నారని దుయ్యబట్టారు.





# ఇంజనీర్లపై కాళేశ్వరం కమిషన్ చీఫ్ అసహనం

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీర్లపై కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు చెప్పాలి ముందుగా అనుకొని వచ్చి పొంతన లేని సమాధానాలు చెప్పొద్దు అని కమిషన్ చీఫ్ వ్యాఖ్యానించారు. ఫీల్డ్‌లో జరిగిన పనులకు సంబంధించిన రిజిస్టర్లను సంతకాలు చేసుకున్న కమిషన్.. రిజిస్టర్లలో ఇంజనీర్ల చేత సంతకాలు తీసుకున్నారు. మేడిగడ్డ బ్లాక్ 7కు సంబంధించిన ఫీల్డ్ వర్క్ ప్లేస్మెంట్ రిజిస్టర్‌లను సంతకాలు చేయించుకున్నారు. కాళేశ్వరంలో జరిగిన పనులపై ప్లేస్మెంట్ రికార్డులు రోజువారిగా చేశారా లేదా? ఒకరోజు పనిని మరొక రోజు నమోదు చేశారని కమిషన్ ప్రశ్నించింది. కుంగిన పిల్లర్లకు సంబంధించిన బ్లాక్ 7 రిజిస్టర్ లపై ఇంజనీర్ల సంతకాలు తీసుకుంది కమిషన్. 2020లోని కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ వద్ద డ్యామేజీని గుర్తించి ఉన్నతాధికారులకు నిర్మాణ సంస్థలకు లేఖలు రాసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మొదటి డ్యామేజీ 2020లోనే జరిగినట్లు గుర్తించి లేఖలు రాసినట్లు కమిషన్ ముందు ఇంజనీర్లు చెప్పినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో క్వాలిటీ కంట్రోల్ రిజిస్టర్లు మిస్ అయినట్లు కమిషన్ గుర్తించింది. మేడిగడ్డ బ్లాక్ 7తో పాటు మూడు బ్యారేజీలకు సంబంధించిన వర్క్ ప్లేస్మెంట్ రిజిస్టర్‌లను కాళేశ్వరం కమిషన్ స్వాధీనం చేసుకుంది.

# 'పట్నం' పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



**ప్రజానావ, హైదరాబాద్:**

లగచర్ల ఘటనలో అరెస్టై జైల్లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. లగచర్ల దాడి ఘటనలో పోలీసులు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. ఒకే సంఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయవద్దన్న సుప్రీంకోర్టు తీర్పులను పట్నం నరేందర్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు, ఈ కేసులకు సంబంధించిన వివరాలను ఏఏజీ కోర్టుకు వివరించారు. పోలీసులు వేర్వేరు కేసులు ఎందుకు నమోదు చేశారో తెలిపారు. ఈరోజు వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.



# డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక ఇచ్చాం

**ప్రజానావ, ఖైరతాబాద్:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బుసాని వెంకటేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కవిత విలేకరులతో మాట్లాడుతూ డెడికేటెడ్ కమిషన్‌కు నివేదిక ఇచ్చామని, బీసీ వర్గాలకు జరగాల్సిన న్యాయం జరగలేదని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించలేదని, ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం జరిగిందని తెలిపారు. బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాంతీయ పార్టీలతోనే న్యాయం జరిగిందని తెలిపారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకమంటూ సుప్రీంకోర్టులో చెప్పిందన్నారు. బీజేపీ డీఎన్ఏలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా ఉందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని అన్నారు. బీసీలకు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలన్నారు. 11 నెలల పాటు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయలేదని చెప్పారు. డెడికేటెడ్ కమిషన్‌కు కుర్చీ లేదు, ఏర్పాట్లు ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. నెల రోజుల్లో డెడికేటెడ్ కమిషన్ రిపోర్ట్ ఎట్లా ఇస్తుందని నిలదీశారు. కులగణన కోర్టుల్లో నిలబడుతుందా? లేదా? అనేది ప్రభుత్వం చెప్పాలని అన్నారు. బీసీల అనుమానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నివృత్తి చేయాలని చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అనేక చోట్ల ఇళ్లకు స్టిక్కర్లు అంటించలేదని అన్నారు.

# త్వరలో రేషన్ కార్డులు అందజేస్తాం

**ప్రజానావ, హైదరాబాద్:**

కాళేశ్వరం నీటి చుక్క వాడకుండానే ఎల్లంపల్లి నుంచి నీరు పొదుపుగా వాడుకొని పెద్ద ఎత్తున వరి పంట పండించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఉంటే ఇప్పటికైనా క్లియర్ చేయాలని ఆయన సూచించారు. సన్న వడ్లకు బోనస్ రాకుంటే ప్రతిపక్ష నాయకులు మా దృష్టికి తీసుకురావాలి.. రాని వారికి డబల్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో రైతు భరోసాపై చర్చించి తప్పకుండా ఇస్తామని ఆయన తెలిపారు. మహారాష్ట్రలో జాతీయ పార్టీగా ప్రకటించిన బీఆర్ఎస్ అక్కడ ఒక సీట్‌కి కూడా పోటీ చేయలేదు.. గెలువలేదని, మహారాష్ట్రలో బీజేపీ గెలిస్తే సంతోషపడుతున్నారా.. కాంగ్రెస్ ఓడిపోయినందుకు సంతోషపడుతున్నారా బీఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ఒకటే అని, గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ చేస్తోందని పొన్నం ప్రభాకర్ అన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం అని ఆయన విమర్శించారు. బస్‌లలో అల్లం, ఎల్లిపాయలు పొట్టుతీస్తూ, పని లేకుండా తిరుగుతున్నారని మహిళల్ని అవమానించింది బీఆర్ఎస్ పార్టీ అని ఆయన మండిపడ్డారు. త్వరలో రేషన్ కార్డులు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. వేములవాడలో పెద్ద అన్నదాన సత్రం చేపట్టామని, అవాస్తవాలు ప్రచారం చేయొద్దన్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి మొదటి రెండు నెలలు కరెంటు తెలువకుండా కట్ చేశారు.. అధికారులను సస్పెండ్ చేసి నట్లు టైట్ చేస్తే సెట్ అయ్యారన్నారు.



# లగచర్లకు పోతే రేవంత్‌ను ఉరికించి కొట్టేటోళ్లు

**ప్రజానావ, మహబూబాబాద్:**

లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి కేవలం తన అల్లుడు, అన్న, తమ్ముడి కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న.. కొత్త నియంతకు బుద్ధి చెప్పేందుకు సిద్ధమైందన్నారు. 'అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలి. అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు' అని కేటీఆర్ విమర్శించారు. 'సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే.. లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. ఎవని కోసం ఫార్మా విలేజ్? తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్న, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదు. మరో 10 రోజులైతే రేవంత్‌రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు టైమ్‌కు వస్తుండేనా, రైతు బీమా వచ్చిందా, 24 గంటలు కరెంట్ వస్తుందేనా? రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండు. పింఛన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా? మహారాష్ట్రకు పోయి ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు. తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారు' అని కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. 'నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమంటున్నారు. నేను డీజీపీ, ఎస్సీని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు? కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడతామా? మేము కేసీఆర్ తయారు చేసిన దళం. భయపడే ప్రసక్తే లేదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. 'మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నాం. వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారు. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోంది' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.





## ఘనంగా సామూహిక కార్తీక దీపోత్సవం

**ప్రజా నావ, వేములవాడ:**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో కార్తీకమాసం నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో సంగీత దర్శకులు నంది అవార్డు గ్రహీత కె లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు. ముందుగా ఆలయ ఈఓ కే. వినోద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలను తొలగించేందుకు భక్తులు తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించి సేవలో తరించారు.

## నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలి

**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ మహంకాళి చౌరస్తా బ్రిడ్జి వద్ద 26వ జరుగుతున్న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు రైతు కార్మిక వ్యతిరేక చట్టాల పైన కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పై నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని రేపు ఉదయం 10 గంటలకు సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కదారి రాములు జెఎసి యాక్షన్ కమిటీ లో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయాలని రాష్ట్ర కేంద్ర పిలుపుమేరకు అందరూ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి రూలర్ మండలం కార్యదర్శి శ్రీరాముల నరసయ్య పోరా క్రాంతి శ్రీను గుమ్మ లక్ష్మణ్ పర్యపెల్లి రాజు కొరియర్ దుర్గయ్య లంగన్ మల్లేశం పెంట మల్లయ్య తదితరి ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు


## 28న జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

**ప్రజానావ, వేములవాడ:**

సమగ్ర శిక్ష తెలంగాణ సహకారంతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28న జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను సెయింట్ జార్జి ఇంటర్నేషనల్ స్కూల్, జగిత్యాల రోడ్డు కొత్తపల్లి వద్ద నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి కే.శంకర్, కోశాధికారి జీ.అశోక్ పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన 8,9,10వ తరగతి విద్యార్థులు ముగ్గురు కలిసి ఒక జట్టుగా జిల్లా స్థాయి పరీక్షకు హాజరు కావలని సూచించారు. కొన్ని మండలాల్లో ఒకటి, రెండు పాఠశాలల్లో మాత్రమే పాఠశాల స్థాయి టెస్టు రాశారని, అక్కడ నుంచి నేరుగా జిల్లా స్థాయి పరీక్షకు హాజరు కావచ్చన్నారు. తెలుగు, ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు వేర్వేరుగా జట్లు హాజరు కావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుండి వేర్వేరుగా ఎంపిక ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9490300725 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి






జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి

**ప్రజానావ, తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తిమ్మాపూర్ పోలీసు స్టేషన్ పక్కన గల అంబేద్కర్ కమ్యూనిటీ హాలు లో మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి కోరారు. భారత రాజ్యాంగం రూపొందించి దేశ ప్రజలకు అంకితమించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26(మంగళవారం)న రాజ్యాంగ దినోత్సవన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికిగాను మండలంలోని సీనియర్ అంబేద్కర్ లిస్టులు, మేధావులు,అంబేద్కర్ సంఘల గ్రామ శాఖ అధ్యక్షులు,సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో కోరారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మన దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగం రాయాలని, డాక్టర్ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చి నప్పటికీ ఎవరూ ముందుకు రాలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుకు వచ్చారని, భారత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ గా 1947 ఆగస్టు 29న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నియమించబడ్డారని అన్నారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రాసి ఈ దేశానికి అందజేశారని,దాంతో మనము సర్వసత్తాక, సామ్యవాద, సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని మనం నిర్మించుకున్నామన్నారు.దీంతో 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, దాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని, ప్రజల్లో చైతన్యం చేయుటకు ముందుండాలని కోరారు. ప్రతి ఇంటికి రాజ్యాంగం పీఠికను ప్రభుత్వం అందజేయాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

# చైతన్య ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే





**ప్రజానావ, తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండలం లోని ఎల్ ఎం డి కాలనీ లో గల శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో నూతనంగా బీ ఫార్మ &ఫార్మ డి లో ప్రవేశం తీసుకున్న విద్యార్థులకు మరియు వారి తల్లి దండ్రులకు సోమవారం రోజు ఘనంగా నిర్వహించిన ఒరియంటేషన్ డే నీ కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి నూతనంగా ప్రవేశించిన ఫార్మసీ వృత్తిలో రాణించాలని సమాజ సేవ చేయాలని భవిష్యత్తులో అగ్రస్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ కే నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగం చాల గొప్పదని ఫార్మసీ రంగ ఆవశ్యకతను విద్యార్థులకు జీవితంలో రాణించాలంటే ఉండాల్సిన మరియు నేర్చుకోవలసిన మెళుకువలను వివరించారు. మరియు కళాశాల ప్రిన్సిపాల్ రామ నరసింహారెడ్డి మాట్లాడుతు ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలను వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలని వివరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు చేసిన క్లాసికల్ డ్యాన్స్ లు అందరినీ ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ అప్పారావు, రమేష్,(హెచ్ ఓ డీ)లు ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో భక్తుల కోలాహలం





**ప్రజానావ, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ముందుగా ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీకదీపాలు సైతం వెలిగించి స్వామివారి సేవలో తరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏ కష్టం రానివ్వం: మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజానావ, తిమ్మాపూర్ :**

శంకరపట్నం మండలంలోని తాడికల్ సహకార సంఘం పరిధిలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం బీ సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు, హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్తుండగా మార్గమధ్యంలో తాడికల్ గ్రామంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో కాసేపు మాట్లాడారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వమని రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటామన్నారు, అనంతరం బోనస్ ఖాతాల్లో జమౌతుందా అని అడుగుతూ రైతు భరోసా గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదని త్వరలోనే అందిస్తామన్నారు అంతేకాకుండా రెండు లక్షల లోపు రుణ మాఫీ కానివారికి త్వరలోనే మాఫీ జరుగుతుందన్నారు ధాన్యం కొనుగోలు సందర్భంగా సెంటర్ నిర్వాహకులు ఏమైన కోతలు పెడుతున్నారా లేక ఇబ్బంది ఏమైనా జరుగుతుందా అని పలువురు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ పి సి సి సభ్యుడు బత్తిని శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోప గోని బసవయ్య గౌడ్,ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజానావ, సిరిసిల్ల :**

బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల అర్జీదారుల నుంచి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.





# రాజన్న ఆలయంలో వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజానావ, వేములవాడ:**

రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఈ కార్యక్రమాన్ని ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఆలయ ఈవో కే.వినోద్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు వై.విజయవల్లిచే కూచిపూడి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 2 నుంచి జరుగుతున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు డిసెంబర్ 1వరకు కొనసాగనున్నాయి. అంతకుముందు రాజన్న ఆలయంలో సుహాసినీలచే సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చక చంద్రగిరి శరత్, రామయ్యశర్మ, దుమాల నాగరాజు శర్మ, కట్కూరి వెంకటయ్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**ప్రజానావ, గంగాధర :**

చొప్పదండి నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ( శీతల దేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయి అని

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,చొప్పదండి నియోజకవర్గం లోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశామని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్,రుద్ర మల్లేషం, పెంచాల చందు,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్యా, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోడ్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,మేర్జ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న గోశాలను 20 ట్రిప్పుల వరి గడ్డి విరాళం

**ప్రజానావ, వేములవాడ/సుల్తానాబాద్ :**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కన్నాల రాములపల్లి కి చెందిన జానకి రామ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వేములవాడ రాజన్నకు ఆలయానికి సంబంధించిన గోశాలకు 20 ట్రాక్టర్ల గడ్డిని విరాళంగా అందజేశారు. రాజన్న ఆలయంలో కోడెలను భక్తులు రాజన్నతో సమానంగా భావిస్తారు.

# వీధి కుక్కలకు వింత రోగాలు!



**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ పట్టణంలో శునకాలు అంతుచిక్కని వ్యాధి బారిన పడ్డాయి. వాటి చర్మం మొత్తం ఊడిపోయి బూడిద రంగులోకి మారుతున్నాయి. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వాటి నుంచి మనుషులకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వ్యాధి సోకిన కుక్కలను తరలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బెజ్జంకి మండలానికి నిధుల కేటాయింపు పట్ల హర్షం

**ప్రజానావ, బెజ్జంకి:**

బెజ్జంకి మండలానికి రెండు కోట్ల యాభై మూడు లక్షల ఎం జి ఎన్ఆర్ఇజిఎస్ నిధులను విడుదల చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, నిధుల మంజూరు కు సహకరించిన జిల్లా మంత్రివర్యులు బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి రేవంత రెడ్డి లకు బెజ్జంకి మండల ప్రజల అందరి తరుపున,మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం అని మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు, సీసీరోడ్లు,గ్రామపంచాయతీ లు,కిచెన్ షెడ్లు, డ్రైనేజ్ లకు,అభివృద్ధి పనుల విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.



## కొదురుపాక రహదారిపై ప్రయాణికులకు బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

**బోయిని పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్..**

**ప్రజానావ, బోయినిపల్లి:**

బోయినిపల్లి మండలం కొదురుపాక రౌండప్ బోర్డ్ చౌరస్తా సమీపాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ప్రయాణికుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బస్ కోసం ఎదురుచూసే సమయంలో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



## బెజ్జంకి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కనువిప్పు

**ప్రజానావ, బెజ్జంకి:**

బెజ్జంకి మండల కేంద్రంలో పోలీసు కళాబృందం వారిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై క్రిష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ,సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకుండా ఉండడం, పేకాట,ఇతర చెడు వ్యసనాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలరాజు,సంతోష్,సిద్దిపేట పోలీసు కళాబృందం పాల్గొన్నారు

# శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు

- గర్భిణీ మహిళలకు 100% ఏం.ఎన్.సి చెక్ అప్ లు చేయాలి
- క్రిటికల్ కేసులను ముందస్తుగా గుర్తించి జాగ్రత్తలు పాటించాలి
- ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రి పని తీరుపై నమ్మకం కలిగించాలి
- శిశు మరణాల నియంత్రణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ప్రజానావ, సిరిసిల్ల :**

ప్రభుత్వ ఆసుపత్రులలో శిశు మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సంబంధిత అధికారులతో 202425 సంవత్సరంలో జిల్లా ఆసుపత్రిలో శిశు మరణాలపై రివ్యూ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, ఇటీవల జరిగిన శిశు మరణానికి గల కారణాలను కేసుల వారీగా ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో వైద్య కళాశాల జనరల్ ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నామని, నూతన వైద్యులను నియమించామని, అవసరమైన ఆధునిక పరికరాలు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. మన ప్రభుత్వ ఆసుపత్రుల్లో శిశు మరణాలు నివారించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్ వంద శాతం చేయాలని, ప్రతి గర్భిణికి తప్పనిసరిగా ఏఎన్సీ చెకప్ చేసుకునేలా క్షేత్రస్థాయిలో ఆశ, ఏఎన్ఎం పనిచేయాలని సూచించారు. గర్భిణి మహత్యం సంక్షేమం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, వీటిపై అలసత్వాన్ని సహించబోమన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో జిల్లాలో శిశు మరణాలను వీలైనంత వరకు తగ్గించాలని, క్రిటికల్ కేసులను ముందస్తుగానే గుర్తించి వారికి ప్రత్యేక చికిత్స అందించాలని, గర్భిణులను క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ఫాలో అప్ చేయాలని, రెగ్యులర్ గా మందుల వాడకం పౌష్టికాహారం తీసుకోవడం వంటివి పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవానికి దగ్గరగా ఉన్న కేసులను గుర్తించి వారిని ప్రతి రోజూ ఫాలో అప్ చేయాలని, ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజల్లో విశ్వాసం కల్పించేలా అధికారులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వసంతరావు, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, మెడికల్ సూపరింటెండెంట్లు పెంచలయ్య, లక్ష్మీ నారాయణ, ప్రోగ్రామ్ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

**కమిటీల పేరుతో కాలయాపన చేయొద్దు**

**ప్రజానావ, బెజ్జంకి:**




బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ చింతకింది పర్శరాములు,తాడిచెట్టు భూమయ్య, వడ్లూరి పర్శరాములు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ ను వెంటనే అమలు చేసి మాదిగలకు,మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని,సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన,వర్గీకరణ అమలులో జాప్యం తగదని,కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వర్గీకరణ వెంటనే అమలు చేయాలన్నారు . లేని పక్షంలో మాదిగలు, మాదిగ ఉప కులాలు,యువకులు అందరం కలిసి మరో ఉద్యమానికి స్వీకారం చూడతామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటిల నిర్మాణం లో భాగంగా గాగిల్లాపూర్ లో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.గ్రామ శాఖ అధ్యక్షులు తడకపల్లి రమేష్,ఉపాధ్యక్షులు కల్లెపల్లి శ్రీనివాస్,తడకపల్లి తిరుపతిప్రధాన కార్యదర్శి చిట్యాల సంపత్,సహాయకార్యదర్శితడకపల్లి శ్రీపాల్, కార్యదర్శి తడకపల్లి సతీష్ మరియు బోయిన్ శ్రీనివాస్ప్రచారకార్యదర్శి తడకపల్లి పవన్,సలహాదారులు బామండ్ల లక్ష్మణ్,కల్లేపల్లి సంపత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాంకల బాలయ్య,మాతంగి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ తొలగించాలని ఎంపీడీవోకు వినతి పత్రంఅందజేసినఈతరం సభ్యులు

**ప్రజానావ, ఇల్లంతకుంట :**



మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత కొంత కాలంగా నిర్వహిస్తున్న నర్సరిని తొలగించాలని ఈతరం యువజన సంఘం సభ్యులు ఎంపిడివోకి వినతి పత్రం సమర్పించారు. నర్సరీ వల్ల పాముల, తెళ్లు బెడద ఉందని తరచూ పాములు కనిపించడం వల్ల పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని ఎలాంటి ప్రమాదం జరగకుండా విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీని తొలగించాలి. గతంలో పాములు తిరుగుతుంటే ఉదయం, సాయత్రం వ్యాయామానికి వచ్చిన యువకులు తరచు చంపిన ఘటనలు ఉన్నాయి. నేటి వరకు పాములు తెల్లు తిరుగుతుంటే విద్యార్థులు భయాన్దొలనకు గురవుతూ పాఠశాలకు రావడానికి జంకుతున్నారు. ఇకనైన పాటశాల భవిష్యత్ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే డా కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపి నర్సరీ తొలగించాలని విద్యార్థుల తల్లదండ్రులు వేడుకుంటున్నారు. అంతే కాకుండా గాలిపల్లి స్థానిక కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు ఎమ్మెల్యే వినకుండా మీరు స్వయంగా సందర్శించాలి గత ప్రభుత్వం లో కాంగ్రెస్ నాయకులు నర్సరీ తొలగించాలి అన్నవారు ఇప్పుడు ఎందుకు తొలగించాలి అనడం విడ్డూరంగా వుంది అన్నారు . నర్సరీ కి సంభందించిన విషయంలో పార్టీల ప్రస్తావన తీసుకురావడం ఎంతవరకు సమంజసం వారికే తెలియాలి. గత ప్రభుత్వం ఉన్నపుడే నర్సరీ తొలగించాలి అని గ్రామసభలో తీర్మానం చేయడం మర్చిపోయారా గ్రామస్థులు నర్సరీ తీసివేయాలి అంటే తీసివేయండి అనే వాళ్ళు వేరే వివిధ పార్టీల వారు అంటున్నారని పార్టీ లకు దీనికి సంబంధం ఏంటని వాపోయారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రయోజనానీకై నర్సరీనీ తొలగించాలని ఈతరం యువజన సంఘం సభ్యులు కోరారు.




## గంగాధర జడ్పీహెచ్ఎస్ లో టెక్నాలజీ ఎంటర్టైన్మెంట్ డిజైన్ ఎడ్యుకేషన్ మండల స్థాయి సెలక్షన్స్

**ప్రజానావ, గంగాధర:**

పారమిత హై స్కూల్ కరీంనగర్ గారి సౌజన్యంతో గంగాధర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి టెక్నాలజీ ఎంటర్టైన్మెంట్ మరియు డిజైన్ ఎడ్యుకేషన్ లో సెలక్షన్స్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీ ఏనుగు ప్రభాకర్ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి G. అనిత కుమారి ఆధ్వర్యంలో పారమిత హై స్కూల్ సౌజన్యంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మెంటర్లుగా ఉపాధ్యాయులు శ్రీమతి సునందకుమారి పాత్రో, విజయన్ స్వాతి , విద్యార్థినిలు గా ఏం. కౌశిక రెడ్డి మరియు లైబా రెహనాలు మోడల్ విద్యార్థులు గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధర, మోడల్ స్కూల్ గంగాధర మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్శకుర్తి పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**ప్రజానావ, గంగాధర:**

మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన కొక్కుల లత బ్రెయిన్ ట్యూమర్ తో హైదరాబాద్ నిజాం ఆసుపత్రిలో చూపించుకోగా చికిత్స నిమిత్తం 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపగా నిరుపేద కుటుంబం కావడంతో అంత ఖర్చు భరించలేక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువచ్చారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే చికిత్స నిమిత్తం రూ.5 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేశారు.అలాగే ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన బావు వేణు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చూపించుకోగా చికిత్స నిమిత్తం రూ.2 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలుపగా ఎమ్మెల్యే దృష్టికి రావడంతో స్పందించిన ఎమ్మెల్యే రూ.2 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి, ఎల్ఓసి పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఎన్ఓసితో తమను ఆదుకున్న ఎమ్మెల్యేకు భాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## బాధ నరేశ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

**ప్రజానావ, ముస్తాబాద్:**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామ వాస్తవ్యులు చిట్టినేని మాధవివెంకటేశ్వరరావుల కుమారుల పుట్టినరోజు సందర్భంగా వారి ఆదేశాల మేరకు చీకోడ్ గ్రామంలో భాద నరేష్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. చీకోడ్ గ్రామానికి చేస్తున్న సేవలను ఎప్పటికీ మర్చిపోలేనివి అని గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్, ఓబీసీ మోర్చ మండలం ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఊరది రాజు యాదవ్, కోటగిరి దేవేందర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మత్స్యకారులను నిండా ముంచాలని చూస్తున్న రేవంత్ రెడ్డి

- ఉచిత చేపపిల్లల పంపిణీలో చేతివటం చూపిస్తున్న కాంట్రాక్టర్లు అధికారులను పట్టించుకోని ప్రభుత్వం
- అన్నపూర్ణ సాగర్ లో రాత్రి దొంగచాటుగా చేపలు పొయ్యాల్సిన అవసరం ఏముంది?
- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు



**ప్రజానావ, చిన్నకోడూర్ :**

ముదిరాజ్ మత్స్యకారుల భవిష్యత్తును చిన్నాభిన్నం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీస్మించుకొని ఉన్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.చిన్నకోదూరు మండలం రంగనాయక సాగర్ పైన సోమవారం నాడు మాజీ రైతుబంధు డైరెక్టర్ మెడికల్ వెంకటేశం,మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలతో కలసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నిరసన తెలిపి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముదిరాజుల గురించి గొప్పలు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్లల పంపిణీ అన్యాయం చేస్తున్నాడని వారు అన్నారు ఇప్పటికే ప్రభుత్వం సగానికి పైగా కోత విధిస్తే అరాకొర పంపిణీ చేస్తున్న చేప పిల్లల్లో చీకటి కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయని అందుకు నిదర్శనం రాత్రిపూట దొంగ చాటున అన్నపూర్ణ రిజర్వాయర్లో చేప పిల్లల్ని వదలడం అని అన్నపూర్ణ సాగర్లో ఐదు లక్షల పైన చేప పిల్లలు పోయాల్సి ఉండగా కేవలం 1,70,000 మాత్రమే చేప పిల్లలు పోసి కాంట్రాక్టర్లు అధికారులు చేతులు దులుపుకోవాలని జేబులు నింపుకోవాలని చూశారని వారు అన్నారు.

గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో ముదిరాజ్ లకు నూతన సొసైటీలు ఏర్పాటు చేస్తూ 100% సబ్సిడీ కింద ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి ముదిరాజ్ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధిని కోరుకున్నారని అదేవిధంగా చేపలకు వేటకు వెళ్లే మత్స్యకారులకు సైకిల్ మోటారు సబ్సిడీ కింద పంపిణీ చేశారని అదేవిధంగా ముదిరాజ్ మత్స్యకార మహిళలకు మొబైల్ క్యాంటీన్లో కోసం హటోలు టెంపుల్ ఇచ్చి మహిళలను కూడా మహారాణులుగా చూడాలని కెసిఆర్ ఆకాంక్షించాడని కానీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షసుడై ముదిరాజ్ మత్స్యకారులను నిండా ఉంచాలని చూస్తున్నాడని బలహీన వర్గాలను అణిచివేస్తూ ఉన్నత వర్గాలకు మొగ్గు చూపుతున్నాడని వారికి పెద్ద పీట వేస్తున్నాడని ముదిరాజ్ మత్స్యకారులు రేవంత్ రెడ్డి కండ్లకు కానరాకుండా అయ్యారని వారు మండిపడ్డారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, ఇట్టమేన శ్రీనివాస్, కీసరి పాపయ్య లతోపాటు రాజన్న సిరిసిల్ల టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు గౌరవేని సుమన్, సిద్ధిపేట జిల్లా టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా ఇన్చార్జ్ రాగుల రాజు, టిఆర్ఎస్ నాయకులు కొత్త శంకర్, పడిగే లింగం, పెడతనపల్లి నాగరాజ్, కొత్త బాలరాజ్ తదితరులు ఉన్నారు.



## సమగ్ర కుల గణన డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**ప్రజానావ , బెజ్జంకి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే డాటా ఎంట్రీ ని బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం రోజున జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పరిశీలించారు.డాటా ఎంట్రీ చేసే ఎన్యుమరేటర్లకు తప్పులు లేకుండా,ప్రతి కుటుంబం యొక్క వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి,భద్ర పరచాలని సూచించారు.అనంతరం కేజీవీబీ పాఠశాల ను సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడి వసతి,సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం అందిస్తున్నారా,సమస్యలు ఏం ఉన్నాయ అని అడుగగా,విద్యార్థులు లైబ్రరీ, డార్మెటరీ, కంప్యూటర్ లు సమకూర్చాలని కోరడం జరిగింది.వెంటనే స్పందించిన కలెక్టర్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వసతుల కల్పన కు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె ప్రవీణ్,డిప్యూటీ తహసీల్దార్ గోపాల్,కేజీవీబీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత, ఎంపీడీఓ ,తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

**సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి:**

**ప్రజానావ, సిరిసిల్ల :**

మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు, రిమాండ్ కి తరలింపు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ. తేదీ 10. 11. 2024 రోజున కెసిఆర్ నగర్ మండపల్లి గ్రామం చెందిన మహ్మద్ సిరాజ్ (45) అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో తన ఆటోలో గొల్లపల్లిలోని దర్గాకు వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి తన అత్తగారి ఇల్లు అయిన చంద్రంపేటకు వెల్తుతుండగా అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు కొత్తచెరువు వద్ద ఆటోలో ఏదో శబ్దం వస్తుందని ఆటోను రోడ్డు పక్కన ఆపి చెక్ చేస్తుండగా సిరిసిల్ల నుండి వేములవాడ వైపు ఒక కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఉంటున్న రాజస్తాన్ చెందిన కైలాష్‌రామ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఆటో పక్కన నిలబడి ఉన్న సిరాజు ని ఢీకొట్టగా సిరాజ్ కు త్రివగాయలు కాగా తేదీ 18.11 .2024 రోజున కరీంనగర్ లోని ఆస్పత్రిలో ఉదయం చనిపోగా, సిరాజ్ భార్యా అఫ్రిన్ ఫిర్దోజ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందిని సి.ఐ. తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలను నడిపి ఇతరుల మరణాలకు కారణమైనట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బడతాయి కావున ఎవ్వరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని డీఎస్పీ హెచ్చరించారు.

# నకిలీ వైద్యులపై టీజీఎంసి కొరడా

**వేములవాడ సిరిసిల్ల నకిలీ వైద్యుల క్లినిక్స్ పై టీజీఎంసీ బృందం తనిఖీలు..**

**ప్రజానావ, సిరిసిల్ల:**



తెలంగాణా వైద్య మండలి చైర్మన్ డా మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య ఆదేశాల మేరకు సభ్యులు డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ని యాంటీ క్వేకరి బృందం పలు నకిలీ వైద్యుల సెంటర్స్ పై తనిఖీ లు నిర్వహించారు.ఈ తనిఖీలలో సిరిసిల్లలోని గాంధీ గోపాలరావు నగర్ కి చెందిన బాబా క్లినిక్ నిర్వహిస్తున్న మాదాసు లక్ష్మణ్, పోతుగల్ రోడ్డు ముస్తాబాద్ లోని ముక్తార్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఆర్ఎంపి ముక్తర్ మరియు వేములవాడ లోని గాంధీ నగర్ కి చెందిన అశ్విని క్లినిక్ నిర్వహిస్తున్న బెజ్జంకి రవీందర్.విచ్చలవిడిగా యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు.వీరి వద్ద హేతు బద్ధత లేకుండా రోగులకు ఇచ్చిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు వందల సంఖ్యలలో బయటపడ్డాయి. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ లేకుండా ఆధునిక వైద్యం చేయడానికి కనీస విద్య అర్హత లేకుండా కొంతమంది పదవ తరగతి మాత్రమే చదివి ఐదు నుంచి పది బెడ్స్ వేసి ఇన్ పేషెంట్ వైద్యం కూడా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చిందిపలు నకిలీ వైద్యులు అల్లోపతి వైద్యం చేస్తూ పట్టుబడ్డారు. పలు సెంటర్స్ ఓపెన్ చేసి అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారని వెలుగులోకి వచ్చింది.

తనిఖీలలో విచ్చలవిడిగా ఆంటిబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తునట్టు గుర్తించి తగు ఆధారాలు సేకరించారు. ఎన్.ఎం.సి చట్టం 34,54 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయనున్నారు. ఎన్ఎంసి చట్టం ప్రకారం విద్యార్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేసినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు.ఇలాంటి నకిలీ వైద్యులపై ఇప్పటివరకు 300 నమోదయినాయి. త్వరలో కోర్టులో హాజరు పరిచి చట్టపరంగా శిక్షించబడతారు అని టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేర్కొన్నారు చట్ట ప్రకారం అర్హత లేని వ్యక్తులకు ట్రైనింగ్ ఇవ్వడం, ప్రాక్టీస్ చేయడం చట్ట విరుద్ధం అని గతం లో కూడా దేశం లో ఎక్కడ లేని విధంగా పలు సార్లు జి.ఓ లు ఇవ్వగా కోర్టు లు ఆ జి.ఓ లను రద్దు చేసిందని గుర్తు చేసారు.ఈ తనిఖీలలో టీజీఎంసీ మెంబర్ డాక్టర్ బండారి రాజకుమార్, భరత్ సహా ఆంటీ క్వాకరీ బృందం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. త్వరలో వీరందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించబడతారని తెలంగాణ వైద్య మండలి 30 బృందాలు రాష్ట్రమంతట ప్రతి జిల్లాలలో, ప్రతి గ్రామంలో ఈ తనిఖీలు ఇలాగే కొనసాగుతాయి అని పరిమితి మించి వైద్యం చేసినట్టు గాని గుర్తిస్తే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినందుకు కఠినంగా శిక్షించడంలో ఉపేక్షించేది లేదని టీజీఎంసి మెంబర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ హెచ్చరించారు.



## 105 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజానావ, తిమ్మాపూర్ :**

ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో సోమవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు 20 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, ఉప తహసీల్దార్ కె.లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాలను అందిస్తోందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులకే నేరుగా చెక్కులు అందజేస్తున్నామని, నియోజకవర్గంలో ఎక్కువ మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం సత్వరం అందించే విధంగా కృషి చేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 24.85 లక్షల రూపాయల ఆర్థిక సహాయ మొత్తాలను చెక్కుల రూపంలో అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధిలోకి రావాలని రమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, గుంటి మల్లేశం, రాములు యాదవ్, దివాకర్, ప్రభాకర్, ఆశిక్ పాషా, బుడిగె సంపత్, వంగల కిషన్ రెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, కుమార్, కొత్తపల్లి రాయమల్లు, గోదారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై కళాయాత్ర

**ప్రజానావ, ఇల్లంతకుంట:**



మండల కేంద్రం ఇల్లంతకుంటతో పాటు, అనంతారం, పెద్దలింగాప్రజాపాలనపై కళాయాత్ర2పూర్ గ్రామాల్లో లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలనపై విస్తృత ప్రచారం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందని, గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగిందని, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కళాకారులు తమ పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించారని,,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించారని, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణించాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణించాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ప్రభుత్వం ప్రారంభించింది అని, ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర ప్రజల్లో జోష్ ని నింపింది. కళాకారుల ఆటపాటలకు ప్రజలు చప్పట్లతో ఉత్సాహం పరిచారు., ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి , మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, , పూదూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వర్మి కంపోస్టు తయారీ విధానంపై అవగాహన

**ప్రజానావ, తంగళ్ళపల్లి :**

తంగళ్ళపల్లి మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల యొక్క దత్తత గ్రామమైన రాళ్లపేటలో సోమవారం రోజున కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వర్మి కంపోస్టు తయారీ విధానం, వర్మివాష్ తయారీ మరియు దానిని ఎలా వాడుకోవాలి, పంటపై దాని ఉపయోగం మొదలుగు విషయాలు గురించి రాళ్ళపేట రైతులకు వివరించారు. రైతులకు వర్మివాష్ బాటిల్స్ ని అందించారు. విద్యార్థులు మట్టి పరీక్ష చేయు విధానం, దానికోసం రైతులు తమ పొలాల్లో మట్టిని ఎలా సేకరించాలి అనేది రైతులకు నేరుగా పద్ధతి ప్రదర్శన ద్వారా తెలియచేశారు.ఆ తర్వాత గ్రామంలో రైతుల పొలాల నుండి మట్టిని మట్టి పరీక్ష చేసేందుకు సేకరించారు.ఈ కార్యక్రమంలో నాల్గవ సంవత్సరం చదివే అగ్రికల్చరల్ ఎక్సపెరియెన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రాం లోని మట్టి విభాగం మరియు వెర్మికంపోస్ట్ యూనిట్ విద్యార్థులు, విద్యార్థినిలు అలాగే కళాశాలలోని సహాయ ఆచార్యులు మరియు దత్తత గ్రామ కమిటీ సభ్యులు డా. సతీష్, డా. మాధవి, డా. సంపత్ అలాగే రాళ్ళపేట మాజీ సర్పంచ్ పరుశరాము, రైతులు దశరథ్, హనుమంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ప్రజానావ, గంభీరావుపేట:**

మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొందరు దుండగులు కావాలనే ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షిస్తే మరోమారు ఇలాంటి సంగఘటనలు పునఃరావృతం కావని వారు అన్నారు . దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. దోసల ఉపేంద్ర నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు. లక్కం బాబు తుమ్మల సాయికుమార్ పిట్ల రఘు జంగ రాకేష్ తోడెటి సుదర్శన్ గాదం శంకర్ దోసల శంకర్ నల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నాపై అవినీతి అభియోగం నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

**సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి**


**ప్రజానావ, ముస్తాబాద్:**



ముస్తాబాద్ మండల సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కొంతమంది సంఘ డైరెక్టర్ల అవిశ్వాసం పెట్టగా అవిశ్వాసం వీగిందని,సంఘం సంబంధించిన పనుల్లో లావాదేవీలు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని సంఘ అభివృద్ధికి పనిచేశానని అవినీతి నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్రెడ్డి మాట్లాడుతూ... నాపై సంఘ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. అవిశ్వాసం విగిందని ముస్తాబాద్ సింగిల్ విండో రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లాలోని ఉత్తమమైన సంఘముగా తీర్చిదిద్దుతూ పేరుగాంచిన సంఘంను కొంతమంది వ్యక్తులు సంఘాన్ని అపరిష్ట పాలు చేయడానికి వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు డైరెక్టర్లు తప్పు దోవ పట్టిస్తున్నారు. సింగిల్ విండో లావాదేవీలు పారదర్శకంగా ఏ పనైనా ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవడం జరిగింది. ఆన్లైన్లో నమోదు చేయడం జరిగింది ఆన్లైన్లో నమోదు చేస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో కూడా నిబంధనల ప్రకారమే ఖర్చు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆడిట్ రిపోర్ట్ పరిశీలించి బాగుండదని అన్నారు. ప్రతి లాభాదేవిని ఆడిట్ ద్వారా ఆరు నెలలు సంవత్సరంకు రిపోర్ట్ చేస్తున్నట్లు ఎలాంటి అవినీతి ఆరోపణలకు పాల్పడలేదని ప్రతి డైరెక్టర్ కు సముచిత గౌరవం ఇచ్చి వారికి సమాచారం అందిస్తూ తీర్మానం మేరకు సంగం పనులు చేపట్టడం జరిగిందని.. ఒక నిరుద్యోగ పేద యువతికి సొసైటీలో ఉద్యోగం కల్పించడానికి అందరి అనుమతి తీసుకోవడంజరిగిందని ముస్తాబాద్ మండలంలోని పేరు ఉన్న నాయకుడిగా ఉన్న నన్ను అభాస్తపాలు చేయడానికి నాపై కావాలని అవిశ్వాసం పెట్టారని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధి కోసం మద్దికుంట రోడ్డులో విలువైన స్థలాన్ని కొనుగోలు చేశామని తోటి డైరెక్టర్లు ఆడిట్ రిపోర్ట్ చూపెట్టడం లేదని అసత్య ప్రచారం నాకు సంబంధించిన వారికి క్రాప్ లోన్లు అందిస్తున్నట్లు నాపై అభియోగాలు చేస్తూ సంఘం సంబంధించిన ఏ పనిలో కూడా అవినీతికి పాల్పడలేదని. సంగం డబ్బులు కొంతమంది డైరెక్టర్ పర్సనల్గా ఇవ్వండి అని నాపై ఒత్తిడి చేస్తే నేను వ్యతిరేకిస్తే నాపై అవిశ్వాస తీర్మానం పెట్టారు ఏదైనా ఆరోపణ చేసినప్పుడు నిజాయితీగా అవినీతి నిరూపించాలంటే ఏ ఒక్క అవినీతి నిరూపించిన ఏ శిక్షకైనా నేను సిద్ధంగా ఉన్నాను కుటుంబం గానీ నేను మచ్చలేని నాయకుడిగా రెండోసారి సింగిల్ విండో చైర్మన్ గా చేస్తున్నాను నాపై ఇలాంటి అభియోగాలు లేవని నన్ను బదనం చేయడానికి కొంతమంది డైరెక్టర్ లకు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల నాపై అవిశ్వాసం పెట్టారని ప్రజల కాంగ్రెస్ పార్టీ దయవల్ల అవిశ్వాసం విగిందని అన్నారు. నాపై అభియోగం నిరూపిస్తే ఈ శిక్ష కైనా సిద్ధమేనని సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి అన్నారు. సమావేశంలో డైరెక్టర్ కరెట్ల కొండల్ రెడ్డి, ఎల్ల గిరి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు

## డిసెంబర్ 15 ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

**ప్రజానావ, సిద్దిపేట :**




నగరంలో మున్సిపాలిటీ లో పనిచేస్తున్న అధికారి అక్రమంగా పదోన్నతి పొందిన ఉన్నతాధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తన వద్ద ఉన్న ఆధారాలు అధికారులకు అందించిన చీమ కుట్టినట్టు కూడ లేదని ఆర్టీ ఐ కార్యకర్త షాదుల్ విమర్శించారు. సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.అక్రమంగా పదోన్నతి పొందిన అధికారిని వెనుకేసుకొస్తున్న జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల చర్యలకు నీరసనగ డిసెంబర్ 15 సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమంగా పదోన్నతి పోంది ప్రజల సొమ్మును జీతం గా తీసుకుంటున్నా ఉన్నంతధికారులు చూసి చూడకుండా ఉండడం సిగ్గు చేటు అన్నారు. ఆ అధికారి అక్రమంగ పదోన్నతి పొందినట్టు తన దగ్గర ప్రతి ఒక్క ఆధారం ఉందని వాటిని జిల్లా కలెక్టర్ కె కాకుండా హైదరాబాద్ లోని హెడ్ ఆఫీస్లో అందించానని తెలిపారు. అధికారిపై చర్యలు తీసుకోవడానికి తాత్సరం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అతని పై చర్యలు తీసుకోవడమే కాకుండా తీసుకున్న జీతం రికవరీ చేసేదాకా అలాగే అక్రమంగా పదోన్నతి పొందినందుకు ఆయనపై, ఆయనకు సహకరించిన అధికారులపై కేసులు నమోదు చేసేవరకు పోరాడుతానన్నారు.

# అంబేద్కర్ స్టేడియంలో అవినీతి,అక్రమాలు చేస్తున్న డీవైఎస్‌వోను సస్పెండ్ చేయాలి

**కోచింగ్ సెంటర్లకు అడ్డాగా అంబేద్కర్ స్టేడియం.**
**కోచింగ్ సెంటర్లు ఎన్ని డబ్బులు చెల్లించాయో శ్వేతపత్రం విడుదల చేయాలి**
**ఏఐ ఎఫ్ బి బండారి శేఖర్ డిమాండ్**

**ప్రజానావ, కరీంనగర్:**



నగరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్వో శ్రీనివాస్ డబ్బులు తీసుకుని ప్రైవేట్ ఆర్చర్ అకాడమీకి ఉచితంగా అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించి, విద్యుత్ చౌర్యం పాల్పడుతున్న అకాడమీ నిర్వాహకులకు ఆశ్రయం ఇచ్చిన డీవైఎస్వోను సస్పెండ్ చేయాలని ఈ రోజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్ వోగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ తన ఇంటి నెం. 8265/1, భగత్నగర్, కరీంనగర్లో నివాసం ఉంటున్న తన ఇంటి యజమాని కోసం అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం వెనుక రెండు నుండి నాలుగు గుంటల స్థలాన్ని ఆర్చరి అకాడమీ కోసం కేటాయించడం దుర్మార్గమని అన్నారు. నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్లు అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్ను అడ్డగా చేసుకొని ఇలాంటి రుసుములు చెల్లించకుండా కోచింగ్ లు ఇస్తున్నాయని విమర్శించారు. కోచింగ్ సెంటర్ల వద్ద నుండి డివైయస్ఓ అడ్డగోలుగా డబ్బులు తీసుకొని ఈ వ్యవహారానికి తెరలేపరాని విమర్శించారు.నగరంలోని కోచింగ్ సెంటర్లకు అంబేద్కర్ స్టేడియం అడ్డగా మారడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఏ కోచింగ్ సెంటర్ నుంచి ఎన్ని డబ్బులు అంబేద్కర్ స్టేడియానికి చెల్లిస్తున్నారో డీ.వై.ఎస్.వో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలనే డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఒక కోచింగ్ సెంటర్ అర్చరి నిర్వహించుకోవడం కోసం అంబేద్కర్ స్టేడియంలో గల ఇండోర్ స్టేడియంకు లైట్లు అమర్చుకునేందుకు తన ఇంటి యజమానికి అనుమతి ఇచ్చి ఇండోర్ స్టేడియానికి లైట్లు ఏర్పాటు చేయించడం వెనుక ఎన్ని డబ్బులు చేతులు మారినయో తెలుపలని అన్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థ వీధి దీపాల నుంచి అక్రమంగా విద్యుత్ లైన్ను ఏర్పాటు చేసి ఆర్చరి స్థలం వద్ద లైట్లు ఏర్పాటు చేసినవారిపై, కోచింగ్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కి కూడా పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. తన ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించడమే కాకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడి ఆ స్థలం వద్ద కరెంట్ ఏర్పాటు చేసి ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియాన్ని తాకట్టు పెట్టిన డీవైఎస్ వో శ్రీనివాస్ గౌడ్ ను పై సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



**ప్రజానావ, సిరిసిల్ల:**

సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు కలిపి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 50 శాఖకు, ఎంపీడీవో తంగళ్ళపల్లి 3, ఇల్లంతకుంట 2, వేములవాడ 2, వేములవాడ రూరల్ 1, ముస్తాబాద్ 4, రుద్రంగి 1,చందుర్తి 1, కోనరావుపేట 2, బోయిన్పల్లి ఎంపీడీవో కార్యాలయానికి 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 4, జిల్లా వైద్యాధికారి 2, ఆర్ అండ్ బీ 2, ఎస్ డీ సీ, ఉపాధి కల్పన శాఖకు 8, మున్సిపల్ సిరిసిల్ల 2, డీపీ ఆర్ఈ, ఎక్సైజ్, నీటి పారుదల శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, డీఆర్డీఓ, జిల్లా పశివైద్యాధికారి ఒకటి చొప్పున, విద్యాశాఖకు 2, గనుల శాఖ 1,సెస్ 2, జడ్పీ సీఈవో 1, డీబీసీడీఓ 1 వచ్చాయి. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అందరి మనస్తత్వాలు ఒకలా ఉండవు. కొంతమంది మనసులో ఉన్న విషయాలేవీ దాచుకోకుండా చెబితే. మరికొంతమంది చెప్పాలనుకునేవి కూడా చెప్పలేరు. ఇలాంటివారిని ఇంట్రోవర్ట్స్ అంటారు. అయితే, వీరిలో కూడా కొన్ని హిడెన్ టాలెంట్స్ ఉంటాయి. అవేంటో తెలుసుకోండి.

# తక్కువ మాట్లాడేవారు ఈ విషయాల్లో గ్రేట్

### సెల్ఫ్ అవేర్..

- తక్కువగా మాట్లాడే వారు వారి గురించి వారి పాజిటీవ్ అంశాల గురించి బాగా తెలిసి ఉంటుంది. దీంతో ఏ విషయంలోనైనా మంచి నిర్ణయాలు తీసుకుంటారు. ఆ పనులు చక్కగా పూర్తి చేస్తారు.

### క్రియేటివిటీ..

- వేరేవారికంటే తక్కువగా మాట్లాడేవారు క్రియేటివిటీగా ఉంటారు. వారి లోన్లీనెస్, ఇమాజినేషన్, క్రియేటివిటినీ మరింత డెవలప్ అయ్యేలా చేస్తుంది. దీంతో మిగతావారికంటే చాలా క్రియేటివిటీగా ఉంటారు.

### సరిగ్గా మాట్లాడడం..

- అదే విధంగా, తక్కువగా మాట్లాడేవారు.. మాట్లాడే కొన్ని విషయాలైనా సరిగ్గా ఆలోచించి మాట్లాడతారు. ఈ మాటలు మరింత పవర్‌ఫుల్‌గా ఉంటాయి. పాయింట్ టూ పాయింట్ మాట్లాడతారు.

### ఎక్కువగా వినడం..

- తక్కువగా మాట్లాడేవారిని మనం గమనిస్తే ఎక్కువగా వింటారు. ఏదైనా విషయం చెప్పాలనుకుంటే వీరికి చెప్పొచ్చు. వీరు పూర్తి వివరాలన్నీ తెలుసుకుని అర్థం చేసుకుంటారు. ఆ తర్వాతే స్పందిస్తారు.

### వీటితో పాటు..

- తక్కువగా మాట్లాడేవారికి ఓపిక ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి తప్పులు జరగకముందే వాటిని గుర్తించి సరిచేస్తారు. వారు ఇతరులతో కనెక్ట్ అవ్వరు. అయితే మాత్రం చాలా బాగా కనెక్ట్ అవుతారు.



# 3 నెలలు ఇలా చేస్తే పొట్ట మాయం



ఇప్పుడు ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఊబకాయం. పొట్ట చుట్టూ కొవ్వు చేరి బాన కడుపుతో బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న వారు బోలెడు మంది ఉన్నారు. ముఖ్యంగా మహిళల్లో కూడా ఈ పొట్ట సమస్య ఎక్కువగా ఉంటుంది.

**మహిళల్లో పొట్ట సమస్య**

శారీరక శ్రమ లేకపోవడం, ఆఫీసుల్లోనూ, ప్రయాణాలలోనూ గంటల తరబడి కూర్చొని ప్రయాణం చేయడం సరిగ్గా నిద్రపోకపోవడం, అనవసరపు టెన్షన్లు, ఆహారంలో ఎక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల ఈ పొట్ట సమస్యను మహిళలు ఎదుర్కొంటున్నారు. మహిళల్లో ఈ పొట్ట తగ్గాలంటే ఏం చేయాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

పొట్ట తగ్గాలంటే మహిళలు చెయ్యాల్సింది ఇదే మహిళల్లో పొట్ట తగ్గాలంటే ముందు లైఫ్ స్టైల్ చేంజ్ చేసుకోవాలి. ప్రతిరోజు కనీసం ఒక అరగంట పాటు అయినా శారీరక శ్రమ ఉండాలి. ప్రతిరోజు వ్యాయామం చేయడానికి సమయం కేటాయించుకోగలగాలి. కచ్చితంగా ప్రతిరోజు 8 గంటల పాటు నిద్రపోవాలి. వారంలో మూడు రోజులపాటు ఏరోబిక్ ఎక్సర్సైజులు, మిగతా రెండు రోజులు బరువులు ఎత్తే, శక్తినిచ్చే శారీరక వ్యాయామాలు చేయాలి. ఆహారంలో ఇవి తినకండి.. పొట్ట పెరుగుతుంది శారీరక వ్యాయామంతో పొట్ట చుట్టూ పేర్కొన్న కొవ్వు చాలా వరకు తగ్గుతుంది. ప్రతిరోజు సమయానుకూలంగా నిద్రపోతే శరీరంలోని మెటబాలిజం పెరుగుతుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఆహారం విషయానికి వస్తే స్వీట్లు, కేకులు, చక్కెర, బెల్లంతో తయారు చేసిన పదార్థాలు తీసుకోకూడదు. పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే పాలిష్ చేసిన బియ్యం, అటుకులు వంటి వాటిని ఆహారంలో తీసుకోవడం తగ్గించాలి.

ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి.. పొట్ట తగ్గుతుంది తీసుకునే ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అన్నం తక్కువ క్వాంటిటీలో తినాలి. దాని బదులు పప్పులు, తృణధాన్యాలు, సలాడ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఆహారం తీసుకోవడానికి ఒక పూట తృణధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని మరొక పూట పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పొట్ట బాగా తగ్గుతుంది.

మూడు నెలలు చేస్తే బెస్ట్ రిజల్ట్స్ మూడు నెలల పాటు ఈ విధానాన్ని పాటిస్తే మీ లైఫ్ స్టైల్ ను ఈ విధంగా చేంజ్ చేసుకుంటే పొట్ట చుట్టూ పేరుకు పోయిన కొవ్వు తగ్గడం మాత్రమే కాకుండా మీ ఆరోగ్యం కూడా బాగా ఉంటుంది శరీరకంగా మీ ఉత్సాహం పెరుగుతుంది.





# ఆరోగ్యమే కాదు అందం కూడా

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అటువంటి ఆరోగ్యం కోసం మనం మంచి ఆహారపు అలవాట్లు చేసుకుంటే ప్రయోజనం కలుగుతుంది. ప్రతిరోజు మనం మన ఆహారంలో కొన్ని రకాల జ్యూస్ లు తాగితే లాభం చేకూరుతుంది. అలాంటి వాటిలో బీట్ రూట్ జ్యూస్ ఒకటి. బీట్ రూట్ దుంప రకానికి చెందినది.

**బీట్ రూట్ తో ఆరోగ్య ప్రయోజనాలు**

ప్రతిరోజు మనం బీట్ రూట్ జ్యూస్ తాగితే చాలా ఆరోగ్యంగా ఉంటామని డాక్టర్లు చెబుతున్నారు. బీట్ రూట్ లో ఉండే పోషకాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని సూచిస్తున్నారు. బీట్ రూట్ రంగు ఏ విధంగా ఉంటుందో దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు కూడా అంతే బాగుంటాయి. బరువు తగ్గాలి అనుకున్నా, రక్తహీనత పోవాలన్నా, గుండె సమస్యల నుంచి బయట పడాలన్న ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది.

**అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం**

చాలామంది సెలబ్రిటీస్ ప్రతిరోజు బీట్ రూట్ జ్యూస్ తాగుతారు. బీట్ రూట్ లో ఉండే పోషకాలు విటమిన్ ఏ, విటమిన్ సి, క్యాల్షియం, మెగ్నిషియం, పొటాషియం తో పాటు అనేక పోషకాలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. బీట్ రూట్ జ్యూస్ తాగే వారిలో గుండె పనితీరు మెరుగు పడుతుంది. బీట్ రూట్ జ్యూస్ గుండె సమస్యలను తగ్గించడమే కాకుండా, హైబీపీ తదితర సమస్యల నుంచి కూడా ఉపశమనం ఇస్తుంది.

**చర్మ ఆరోగ్యానికి బీట్ రూట్**

ఎముకలను దృఢంగా ఉంచే శక్తి బీట్ రూట్ జ్యూస్ లో ఉంది. మన చర్మాన్ని కాంతివంతం చేయడానికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో సహాయపడుతుంది. గోళ్ళు, వెంట్రుకలు ఆరోగ్యంగా ఉండాలంటే కూడా బీట్ రూట్ జ్యూస్ తాగితే మంచిది. శారీరక దృఢత్వం కోసం బీట్ రూట్ జ్యూస్ తాగినట్లయితే మంచి ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది.

**బీట్ రూట్ జ్యూస్ తాగితే బరువుకు చెక్**

రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. మన కాలేయాన్ని డిటాక్సిఫై చేస్తుంది బీట్ రూట్ జ్యూస్. ప్రతిరోజు ఒక గ్లాసు బీట్ రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కొవ్వు కరుగుతుందని డైటీషియన్లు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా బీట్ రూట్ జ్యూస్ ను తాగటం అలవాటు చేసుకోవాలి. బీట్ రూట్ జ్యూస్ తాగడం వల్ల మలబద్ధకం కూడా తగ్గుతుంది.

**బీట్ రూట్ తో జ్ఞాపకశక్తి**

మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుంది. అలసట లేకుండా రోజంతా మనం ఉత్సాహంగా ఉండే విధంగా ఇది చేస్తుంది. బీట్ రూట్ జ్యూస్ తాగితే మన జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెబుతున్నారు. మెదడుకు రక్త సరఫరా బాగా జరిగి మెదడు షార్ప్ గా పని చేస్తుందని కూడా చెబుతున్నారు. మన చర్మం నిగారింపును సొంతం చేసుకోవడానికి కూడా బీట్ రూట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతిరోజు మన ఆహారంలో బీట్ రూట్ ను భాగంగా చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# ‘కన్నప్ప’ రిలీజ్ డేట్.. ప్రకటించిన మంచు విష్ణు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోన్న చిత్రం ‘కన్నప్ప’. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను విష్ణు ప్రకటించారు. వేసవి కానుకగా వచ్చే ఏడాది ఏప్రిల్ 25న దీనిని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ‘పరమేశ్వరుడి గొప్ప భక్తుడి కథ తెలుసుకునేందుకు సిద్ధం కండి’ అని పేర్కొన్నారు.మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ‘కన్నప్ప’ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ‘మహాభారత’ సిరీస్‌ని రూపొందించిన ముఖేష్‌కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తుండగా.. ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, మధుబాల, ప్రీతి ముకుందన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విష్ణు తనయుడు అవ్రామ్ ఈ చిత్రంతో తెరంగేట్రం చేయనున్నారు. బాల తిన్నడుగా అతడు కనిపించనున్నాడు.






## ఆ బాధ నుంచి బయటకు వచ్చేందుకు
# చికిత్స తీసుకున్నా: అనన్యపాండే

‘లైగర్’తో తెలుగువారికి సుపరిచితమైన బాలీవుడ్ నటి అనన్యపాండే. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కెరీర్ ఆరంభంలో తాను ఎంతో బాధపడ్డానని అన్నారు. ఆ బాధ నుంచి కోలుకునేందుకు చికిత్స తీసుకున్నానని చెప్పారు.తాను థెరపీ తీసుకున్నట్లు వస్తోన్న వార్తలపై స్పందిస్తూ.. ‘‘అవును. గతంలో చికిత్స తీసుకున్నా. అంతకు ముందులా ఇప్పుడు రెగ్యులర్‌గా తీసుకోవడం లేదు. కెరీర్ ఆరంభంలో ఎంతో నెగటివిటీ ఎదుర్కొన్నా. ఎన్నో విమర్శలు చూశా. వాటి వల్ల తీవ్రంగా బాధపడ్డా. భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయేదాన్ని. ఆత్మవిశ్వాసం కోల్పోయి.. కుంగుబాటుకు లోనయ్యా. కొన్ని సందర్భాల్లో మనం సోషల్‌మీడియాలో వచ్చిన కామెంట్స్ చదువుతుంటాం. ఆ సమయంలో అవి మనల్ని పెద్దగా ప్రభావితం చేయవు. కానీ, కొంతకాలం తర్వాత అవే కామెంట్స్ మనకు గుర్తుకు వస్తుంటాయి. ఇబ్బంది పెడుతుంటాయి. నా విషయంలో అదే జరిగింది. అందుకే థెరపీ తీసుకున్నా. దానివల్ల నా ఆలోచనా విధానం మెరుగుపడింది’’ అని చెప్పారు.కెరీర్ ఆరంభంలో ఎదురైన విమర్శల గురించి మాట్లాడుతూ.. ‘‘స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2’తో పరిశ్రమలోకి అడుగుపెట్టా. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో నా గురించి ఏవేవో వార్తలు వస్తుండేవి. వాటిలో ఒకటి నన్నెంతో ఇబ్బంది పెట్టింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇన్‌స్టాలో ఒక ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసుకుని.. తను నాతో చదువుకున్నట్లు పోస్టులు పెట్టాడు. కాలేజ్, స్కూల్ గురించి నేను ఇంటర్వ్యూల్లో అబద్ధాలు చెబుతున్నానని అన్నాడు. ఆ పోస్టులు చూసి.. వీటిని ఎవరూ పట్టించుకోరనుకున్నా. కానీ వాటిని కూడా ప్రేక్షకులు చూస్తుంటారని ఆ తర్వాతే అర్థమైంది. ఇప్పుడున్న రోజుల్లో సోషల్‌మీడియాలో ఉండాలంటే భయమేస్తోంది. మనం ఏం మాట్లాడినా ప్రపంచానికి తెలిసిపోతుంది’’ అని పేర్కొన్నారు. అనన్య ప్రస్తుతం ‘శంకర’ అనే సినిమా కోసం వర్క్ చేస్తున్నారు.థెరపీ గురించి ఇటీవల బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ కూడా స్పందించారు. థెరపీ కారణంగా తన కుమార్తె ఐరాతో బంధం మరింత బలపడిందన్నారు. థెరపిస్ట్‌ను కలవడానికి ఎవరూ ఇబ్బందిపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ‘‘మనదేశంలో చాలామంది థెరపిస్ట్‌ను కలవడానికి వెనకడుగు వేస్తారు. దానికి కారణాలెన్నో ఉంటాయి. థెరపిస్ట్‌ను కలిశానని ఇతరులకు తెలిస్తే.. వారి మానసిక ఆరోగ్యం బాగాలేదని తెలిసిపోతుందని అందరూ ఆలో

# పెద్ద హీరోల సరసన నటించనని అనుకుంటున్నారు: తాప్సీ

నటిగా, నిర్మాతగా బిజీగా ఉన్నారు నటి తాప్సీ. తాజాగా దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె చిత్ర పరిశ్రమలో తనకు వచ్చే అవకాశాల గురించి మాట్లాడారు. తాను పెద్ద హీరోలతో పనిచేయను అని అందరూ అనుకుంటారన్నారు.‘ఇండస్ట్రీలో ఉన్న అగ్ర దర్శకనిర్మాతలు నేను పెద్ద హీరోల సినిమాల్లో నటించనని అనుకుంటారు. సవాళ్లతో కూడిన పాత్రలే నేను అంగీకరిస్తానని.. మిగతా వాటికి ఓకే చెప్పనని భావిస్తారు. అది వాస్తవం కాదు. అగ్ర హీరోల సినిమాల కథలు నా దగ్గరకు రావని నా మేనేజర్లు కూడా ఎప్పుడూ అడుగుతుంటారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించాలనే ఒత్తిడి నాకేం లేదు. ‘డంకీ’ చేసినందుకు చాలా రిలాక్స్‌గా ఉన్నాను. అలాంటి సినిమాలే ఎక్కువ చేయాలనుకుంటున్నా. మంచి పాత్రలుంటే ఏ హీరో సినిమాలోనైనా నటించడానికి సిద్ధంగా ఉన్నా. ‘హసీన్ దిల్‌రుబా’లో పాత్ర నాకు ఆనందాన్నిచ్చింది. నిజ జీవితంలో నేను అలాగే ధైర్యంగా, తెలివిగా ఉంటాను’ అని చెప్పారు.ప్రస్తుతం తాప్సీ ‘గాంధారి’లో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది ముస్తాబవుతోంది. ఈ చిత్రంలో ఆమె ఎలాంటి డూప్ లేకుండా సొంతంగా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. కిడ్నాపయిన తన కూతురిని కాపాడుకునేందుకు ఓ తల్లి చేసే పోరాటం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది . దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తున్నారు.



## పాట ‘కిస్సిక్’.. వ్యూస్ కస్సుక్..
# 18 గంటల్లో ‘పుష్ప 2’ సాంగ్ రికార్డు




ప్రస్తుతం సామాజిక మాధ్యమాలన్నీ ‘కిస్ కిస్ కిస్ కిస్సిక్.. కిస్సా కిస్సా కిస్ కిస్సిక్’ అనే హమ్మింగ్‌తో ట్రెండ్ అవుతున్నాయి. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘పుష్ప 2: ది రూల్’. చెన్నై వేదికగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ‘కిస్సిక్’ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. శ్రీలీల ఆడిపాడిన ఈ స్పెషల్ సాంగ్ టాక్ ఎలా ఉన్నా సోషల్‌మీడియాలో మాత్రం ఫుల్ ట్రెండ్ అవుతోంది. అంతేకాదు, అత్యంత వేగంగా అత్యధిక వ్యూస్ సొంతం చేసుకున్న దక్షిణాది పాటగా రికార్డు సృష్టించింది. కేవలం 18 గంటల్లోనే 25 + మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. సుభ్లాషిణి ఆలపించారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657